# పందిరి మంచం

ముచ్చర్ల రజనీశకుంతల కథ

అత్యంత ప్రియమైన ఆ పందిరిమంచాన్ని ఆమె మళ్ళీ చూడగలిగిందా?

"ఆయన కండిషన్ ఏం బాగోలేదమ్మా! కావలసిన వారికి టెలిగ్రామ్స్ ఇప్పించండి" డాక్టర్ పరశురామ్ తను చెయ్యగలిగింది ఇక ఏమీ లేదన్నట్లు చెప్పేశాడు అన్నపూర్ణమ్మతో.

అన్నపూర్ణమ్మ చెంగునోట్లో కుక్కుకుని హృదయ విదారకంగా ఏడుస్తోంది.

"చూడమ్మా! ముందు చెయ్యవలసిన పని ఎవరికైనా అప్పగించు. ఆ టెలిగ్రామ్స్ అయినా త్వరగా వెళితే... కొడుకులు వస్తారు..."

"డాక్టర్! అంతకంటె గత్యంతరం లేదంటారా...?"

"లేదమ్మా! ఇంకా కొద్ది గంటలు.. అతి కష్టంమీద... సారీ!... మీకెవరూ దగ్గర లేకపోవడం వలన అన్నీ మీకే చెప్పవలసి వస్తోంది..." ఆపైన డాక్టర్ కూడా మాట్లాడలేకపోయాడు.

* * *

పక్కింటికి ఆత్రంగా పరుగుపెట్టి వెళ్ళింది అన్నపూర్ణ. "నాయనా! నానూ కాస్త మా అబ్బాయిలకి టెలిగ్రామ్స్ ఇచ్చిరా బాబూ! ఆయన చావుబతుకుల్లో వున్నారు..." ఏడుస్తూనే చెప్పింది.

"ఒక్క క్షణం మామ్మగారూ! వేన స్తున్నా" నాను చెప్పులేసుకుంటూ అన్నాడు.

నాను టెలిగ్రామ్స్ ఇచ్చివచ్చే వరకి కృష్ణమూర్తిగారి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.

"ఏమండీ! నన్ను ఒంటరిదాన్ని చేసి వెళ్ళిపోయారా? కన్నకొడుకులు కడసారి



చూపులకి కూడా నోచుకోలేక పోయారా. భగవంతుడా?..." మీదపడి పిచ్చిదానిలా ఏడుస్తోంది అన్నపూర్ణ.

వాసు చూడలేనట్లు కళ్ళు మూసుకున్నాడు.

* * *

కృష్ణమూర్తిగారు చనిపోయి వారం రోజులయింది ఆ రోజుకి. అన్నపూర్ణమ్మ

చిక్కి సగం అయింది అప్పటికే. అన్నం నీళ్ళు ముట్టడంలేదు.

"అమ్మా! పోయిన వాళ్ళతో మనమూ పోతామా చెప్పు! ఒక్క ముద్ద తిను" రెండో కొడుకు సురేష్ కాస్త విసుగ్గాఅన్నాడు.

"అవునమ్మా! ముసలి వాళ్ళు పోక తప్పుతుందా చెప్పు. అనవసరంగా ఏడిస్తే ఏం లాభం" మూడో కొడుకు ఆదిత్య క్రాఫ్ సవరించుకుంటూ అన్నాడు.

అన్నపూర్ణమ్మకి ఆ క్షణంలో భర్తపోయిన బాధకంటే వీళ్ళ మాటలు మరింత బాధపెట్టాయి. 'కన్నకొడుకు లేనా ఇలా మాట్లాడేది' అనుకోసాగింది.

"అత్తయ్యా! కాస్త తినండి. పని చెయ్యడానికైనా ఓపిక ఉండాలిగా...." మూడో కోడలి ముద్దుల మాటలు వింటే అన్నపూర్ణకి గుండెని పట్టేసినంత బాధ కలిగింది. పనంతావాళ్ళ నెత్తిన పడుతుందని బాధకానీ, తన మీద ప్రేమతో కాదన్నమాట తినమంటున్నది.

ఇలాంటి వాళ్ళ మధ్యనా తను ఇక జీవితం గడపవలసింది నా దేవుడు ఇందుకేనా తనని వదిలిపోయింది. భగవాన్! నన్నీ నరకంలో ఎందుకుంచావు... మౌనంగా తనలో తను రోదించసాగింది అన్నపూర్ణ.

ఆమె ఘోష వినడానికి అక్కడ ఎవరైనా ఉంటేగా...!

* * *

"అయిందేదో అయిపోయింది. అన్నయ్య ఇక రానని ఖచ్చితంగా రాసేసాడు. ఆఫీస్‌లో లీవ్ దొరకలేదట. అమ్మని జాగ్రత్తగా చూసుకోమని రాశాడు. మరిప్పుడు ఏం చేద్దాం! అమ్మని ఎవరు తీసుకువెళదాం" అన్నాడు ఆదిత్య.

ఆవేళ అందరూ ముందుగదిలో సమావేశం అయ్యారు.

"ఏముంది. ముగ్గురి దగ్గరా నాలుగేసి నెలలు ఉంచుకుంటే సరి... తనకి చూడాలని ఉన్నప్పుడు కల్పన ఇంటికి వెళ్ళి చూసొస్తుంది..." సింపుల్‌గా చెప్పేశాడు సురేష్.

మోచేత్తో పొడిచింది భార్య స్మిత.

"ఆ! ఆయనకేం చెప్తున్నారు. వైజాగ్‌లాంటి కాస్ట్లీ సిటీలో ఒక మనిషిని పోషించాలంటే మాటలు కాదు. అత్తగార్ని అలా ఉంచుకునే కంటే ముగ్గురు కొడుకుల్నీ నెలకో వందరూపాయలు చొప్పున పంపమంటే సరి. ఆవిడకి ఇష్టమైన రీతిలో బతుకుతూ ఇక్కడే ఉంటుంది" అంది స్మిత.

"వైజాగ్‌కి ఏమీ తీసిపోదు మా బాంబే. అదీ కాస్ట్లీ సిటీయే" రోషంగా అంది మూడో కోడలు శైలజ.

తోడి కోడళ్ళిద్దరూ గుర్రుగా చూసుకున్నారు.

"దెబ్బలాటలెందుకు. మెల్లగా ఏదో ఒక పరిష్కారానికి వద్దాం" సురేష్ శాంతంగా అన్నాడు.

లోపల గదిలో నుండి అంతా వింటున్న కల్పన ఇక వినలేనట్లు చెవులు మూసుకుంది. విసురుగా బయటకు వచ్చింది.

"ఒరే అన్నయ్యలూ! మీకు

బుద్ధివుందా? ఇలా అమ్మని పంపుకోవడానికి సిగ్గువెయ్యటం లేదూ! పదినెలలు కనీ, మోసి, పెంచిందే. ఆ మాత్రం కృతజ్ఞత అయినా లేదు మీకు? ఇలా కష్టం వచ్చినప్పుడు ఆవిడ ఎదురుగానే వాగుతున్నారా? మీరసలు మనుషులేనా! రేపు మీకూ కోడళ్ళొస్తే ఇలాగే చేస్తే...

"అమ్మా! కళ్యాణి! మన్నించుకో..." అన్నపూర్ణ ఏడుస్తూ అంది. అంతవరకూ ఆవిడ మనసులో అనుకున్నది కూతురే అడిగేసింది. అది ఆవిడకి తృప్తి కలిగించినా కొడుకుల దగ్గర తన కూతురుమీద కోపమొస్తుందేమో అని భయపడసాగింది. ఆవిడ మాటల్ని లెక్కచెయ్యకుండా "అమ్మా! వాళ్ళ మాటలు వింటుంటే నీకు బాధగా లేదూ! వెళ్ళిపోదామ్మా?" అంది కోపంగా కళ్యాణి.

"ఓహో! అంత పౌరుషం ఉంటే నీ ఇంట్లోనే ఉంచుకోరాదూ!" స్మిత విసురుగా అనే అన్నది.

"వదినా! ఏ తల్లయినా కొడుకు దగ్గర ఉండాలనుకుంటుంది గానీ కూతురు దగ్గర కాదు. ఆ మాత్రం తెలియదా నీకు..." విసురుగా అంది కళ్యాణి.

"ఓ! తమరు మాత్రం తప్పించుకోవాలి... ఇతరులు ఉంచుకోవాలి..." వెటకారంగా అంది స్మిత.

"వదినా!"

"అమ్మా! కళ్యాణి! ఆగు. నా వల్ల మీరంతా దెబ్బలాడుకోవడం నాకిష్టం లేదు. మీ అందరికీ అంత కష్టంగా ఉంటే నేనసలు వెళ్తానే. వెళ్తాను." ఏడుస్తూ అంది అన్నపూర్ణ.

ఏమూలో దాగి ఉన్న మమత తల్లి మీద పెల్లుబికింది అవినాశ్‌కి.

"అమ్మా! క్షమించమ్మా. ఇన్నాళ్ళు నిన్ను సరిగా చూడలేకపోయాం. ఇక నాతో తీసుకువెళ్తాను" కన్నీళ్ళు తుడుచుకుంటూ అన్నాడు.

కోపంగా చూస్తున్న భార్యని లెక్కచెయ్యలేదు సురేష్ ఉమేష్ అవినాశ్.

"ఇక అమ్మ మనందరి దగ్గరా ఉండటానికి ఇద్దరం ఒప్పుకున్నాం. ఉన్నన్నాళ్ళు నిజంగా అమ్మను ఎవరూ బాధపెట్టకుండా చూసుకుందాం" మహేష్ గొంతుపెగుల్చుకుంటూ అన్నాడు.

"అమ్మయ్య ఎంతబాగుంది! మనకి కూడా అసలు బాధ్యత తీరిపోయింది" స్మిత అంది.



[illegible]

"అదెలా కుదురుతుంది. ఇష్టం వచ్చింది తీసుకోవాలంటే నష్టం వస్తుంది మిగిలిన వాళ్లకి. కనుక లాటరీ సిస్టమ్‌లా పంచుకుందాం" అంది శైలజ.

పెరుగు వడ్డిస్తున్న అన్నపూర్ణ ఇక వినలేనట్లు గిన్నె అక్కడ పెట్టి గదిలోకి వెళ్లిపోయింది.

ఏమిటీ కొడుకులు. కని, పెంచి పెద్దచేసిన తల్లితండ్రుల్ని ఇలా పంచుకుంటారా, వాళ్ళు మాట్లాడే ప్రతి మాటా డబ్బుతో ముడిపడి వుంటోందే తప్ప తల్లిపై, ప్రేమ పిసరంతైనా ఏ కొడుకులోనూ లేదు. అందరి కొడుకులూ ఇంతేనా లేక తన కొడుకులేనా. ఆయన పోయి నెలైనా కాలేదు. ఎలా మాట్లాడుతున్నారు వీళ్ళు. అసలు తండ్రి చనిపోయాడనే బాధ వొక్కరిలోనైనా కన్పిస్తోందా? ఎంతసేపూ ఎలా లాభం పొందాలనే తపన తప్ప!

తామిద్దరూ ఎంత కష్టపడి పెంచారు నలుగురిని. పెద్దవాడు విజయ్ అయితే రానేలేదు ఇంతవరకూ. తండ్రి చనిపోతే కనీసం రావడానికి తీరికలేని ఉద్యోగాలా అవి? ఎంత కష్టపడితే పెద్దాడిని బ్యాంక్ ఆఫీసర్, రెండోవాడిని లాయర్, మూడోవాడిని పోలీస్ ఆఫీసర్ చేయించాము. ఆ కృతజ్ఞత ఒక్కరిలోనైనా ఉందా! ఎవరి మట్టుకు వాళ్ళు రెక్కలొచ్చి ఎగిరిపోయారు. కానీ వాళ్ళు ఎగరడానికి కష్టపడ్డ ఈ ముసలి పక్షులగురించి ఆలోచించనే లేదు వాళ్ళు. ఈ సుఖం అనుభవిద్దామనేనా పిల్లల్ని కనేది. అసలు తనకు పిల్లలు లేకుండా ఉంటే ఎంత బాగుండును! తనలో తనే కుమిలి కుమిలి ఏడవసాగింది అన్నపూర్ణ.

ఆమె దుఃఖాన్ని ఎవరు పంచుకొన్నా పంచుకోకపోయినా పందిరి మంచం మాత్రం ఆమె కన్నీళ్ళని తనలో ఇముడ్చుకోసాగింది. ఆమెకీ, ఆ మంచానికి ఎన్నో ఏళ్ళ అనుబంధం ముడిపడి ఉంది.

మెల్లగా తలెత్తి పందిరి మంచాన్ని నిమరసాగింది.

రేపు తన కొడుకులు దీన్నికూడా అమ్మేస్తారా! వీల్లేదు. తన ఆస్థి, ప్రాణం ఈ మంచం. పెళ్ళినాడు తన తల్లితండ్రి ఇచ్చిన కానుక ఇది. దీనిమీద తన తొలిరాత్రి గడిచింది. ఈ మంచం మీదనే తనెన్నో మధురానుభూతుల్ని పంచుకుంది.

అన్నపూర్ణకి తన తొలిరేయి పందిరి మంచం కళ్ళకి కట్టినట్లు కనిపించసాగింది. వగిషి చెక్కన దిట్టమైన మంచం అది. చుట్టూ మల్లెపూల దండలు వత్తుగాఅమర్చి గులాబీలు గుట్టలుగా పరచిన ఆ మంచంమీదనే ఆమె తొలిరాత్రి గడిచింది.

తన సంసారంలోని కష్టసుఖాలు, బరువు బాధ్యతలు ఈ మంచంమీద కూర్చొనే తనూ, ఆయనా మాట్లాడుకునేవారు. తనకీ ఈ పందిరిమంచానికి విడదీని బంధం ఏదోఉన్నట్లనిపిస్తుంది. పైగా ఆ మంచంపైన తప్పితే తనకెక్కడా నిద్రకూడా సరిగా పట్టదు. 'తృప్తిగా పడుకోవాలంటే అమ్మకి ఈ పందిరి

మంచము ఉండాలి' అనేది కూడా కల్పన.

అన్నపూర్ణ ఆ మంచాన్ని గట్టిగా పట్టుకుంది.

'దీన్ని అమ్మడానికి వీల్లేదు. కనీసం ఇదైనా గట్టిగా చెప్పాలి తను' నిర్ణయించుకుంది.

* * *

"అమ్మా! అన్నయ్య దగ్గరనుండి లెటర్ వచ్చింది. తనకి ఈ సామానులు, డబ్బు ఏదీ అవసరం లేదుట. మమ్మల్నే తీసేసుకోమన్నాడు. నిన్ను తన దగ్గరకి వీలయినప్పుడు రమ్మని రాశాడు ఏమంటావు?" సురేష్ చెప్తుంటే అన్నపూర్ణ మౌనంగా ఉండిపోయింది.

"మంచిది. మీ ఇష్టం వచ్చినట్లే చెయ్యండి" అని మాత్రం అనగలిగింది.

మనసులో మాత్రం 'పెద్దవాడైనా ఉద్ధరిస్తాడనుకుంది. ఆ ఆశకూడా అడియాసే అయింది. కానీ... ఆ భగవంతుడే చూస్తాడు...' అనుకుంది.

"అమ్మా! కాస్త లేస్తావా?" కునుకు పడుతున్న అన్నపూర్ణని తట్టిలేపాడు ఆదిత్య.

"ఎందుకురా?"

"ఈ మంచం తీసుకు వెళ్లడానికి మనుషులు వచ్చారు. అన్నయ్య మాట్లాడాడట అమ్మకానికి. నువ్వు లేస్తే తీసుకువెళతారు"

"ఒరే... ఆదిత్యా! ఇది... ఇది... అమ్మేస్తారా?"

"కానమ్మా! మాలో ఎవరం పట్టుకెళదామన్నా వీలుకాదు. ఇంత పెద్ద మంచం ఊళ్ళోతీసుకెళ్ళడం కష్టం. చాలా రిస్క్ తీసుకోవాలి. అందుకే అమ్మేసి డబ్బు పంచుకుంటాం..."

"వీల్లేదురా! ఇది మాత్రం అమ్మడానికి వీల్లేదు. ఇది లేనిదే నేనుండలేనురా. నాకోసం దీన్నిమాత్రం వదిలెయ్యండిరా!"

"అమ్మా! ఏమిటి నీ వాదస్తం" విసుగ్గా అన్నాడు.

## సాహస నదీ యాత్ర



ముసలితనం పైబడితే పుణ్యక్షేత్రాలన్నీ తిరగాలని బుద్ధిపుట్టడం సహజం. అయితే 24 సంవత్సరాల వయసులోనే నెదర్‌ల్యాండ్స్‌కు చెందిన రోయల్ హెండ్రిక్స్‌కు ప్రపంచంలోని నదులన్నింటిలోనూ ఈదాలనే ఆలోచన వచ్చింది. ఇది తీర్థయాత్రగా కాదండోయ్! సాహసయాత్రగా మాత్రమే! 1982లో అతడు ఈ యాత్రను ప్రారంభించాడు. ఇప్పటిదాకా 22 నదుల్లో ఈదులాడి మొన్న ఏప్రిల్ 18వ తేదీన మనదేశంలోని గంగానదిని ఈదాడు హెండ్రిక్స్. 'రైన్' నదిలో ఈదడానికి అతడెంతో కష్టపడవలసి వచ్చిందట! ఆ నదిలో ఉండే విపరీతమైన ట్రాఫిక్ అందుకు కారణమట. అతగాడ్ని టర్కీలో 'తీవ్రవాది' అనుకుని అరెస్ట్ చేశారటకూడా! ఇలాటి సాహసయాత్రలో తప్పవులెండి అప్పుడప్పుడూ కష్టాలు.

—జూపిటర్

"మీరేమన్నా అనుకోండి. నేను మాత్రం ఒప్పుకోను" అన్నపూర్ణ తనకి ధైర్యం ప్రసాదించమన్నట్లు ఆ మంచాన్ని గట్టిగా పట్టుకొంది.

"ఏమిట్రా ఆలస్యం!" అంటూ సురేష్ లోపలికి వచ్చాడు.

"సురేష్! ఈ మంచం అమ్మడానికి వీల్లేదు. నేను చచ్చాక అమ్ముకోండి కావాలంటే..." అన్నపూర్ణ గట్టిగా అరుస్తున్నట్లుగా అంది. కొడుకుమీద అంతవరకూ నిగ్రహించుకున్న కోపం కట్టలుతెంచుకుని రాసాగింది.

"అదేమిటమ్మా! అమ్మొద్దంటావ్! నేను వాళ్ళకి మాటిచ్చాను కూడా. పైగా ఈ పాత మంచానికి అనుకోకుండా చాలా డబ్బువస్తోంది. నువ్వేం చేసుకొంటావ్ దాన్ని" విసుగ్గా అన్నాడు సురేష్.

"నాకు దానిమీద తప్ప నిద్రపట్టదురా! ఏమైనా కానీ ఇది అమ్మడానికి వీల్లేదు"

"అమ్మా! ఫూలిష్‌గా మాట్లాడకు. చెట్టంత మనిషైపోయాక ఈ చెక్క మంచం ఏం చేస్తుంది..."

"అవును అత్తగారూ! మీ వరసేం బాగోలేదు. ఇలాంటి మంచిబేరం మళ్ళీ రమ్మన్నారాదు. చాదస్తంతో కాదనకండి" స్మిత చెప్పసాగింది.

"ఆవిడ అలాగే అంటుందిగానీ, మీరు రండి" శైలజ లోపలికి పిలిచింది తీసుకువెళ్లడానికి వచ్చిన వాళ్ళని.

అన్నపూర్ణ ఇక మాట్లాడలేకపోయింది. తన ఖర్మకి ఏడవసాగింది. 'చివరిసారా!' అన్నట్లు చూసుకొంది పందిరి మంచాన్ని.

వాళ్ళు దాన్ని తీసుకు వెళుతుంటే ఆమె ప్రాణాన్ని ఎవరో లాక్కెళుతున్నట్లు అనిపించసాగింది.

* * *

"ఒరే ఆదిత్యా! లెటర్స్ రాస్తుండు అమ్మని పంపించు" సురేష్ వెళ్ళిపోతూ చెప్పాడు.

"మే ఫస్ట్‌వీక్‌లో వస్తుందిలే అమ్మ. ఈలోగా చూడాలనిపిస్తే నువ్వురా!" ఆదిత్య చెయ్యి ఊపుతూ అన్నాడు.

ఆ మర్నాడే ఆదిత్యతో అన్నపూర్ణ బొంబే బయలుదేరింది.

* * *

రోజులు గడుస్తూంటే కొడుకూ కోడలు స్వభావం తెలిసిరాసాగింది అన్నపూర్ణకి. ఇద్దరూ ఉద్యోగాలకి వెళ్ళిపోతే పిల్లలిద్దర్నీ ఆడిస్తూ వంటపని చెయ్యడమే తనకి ఆ ఇంట్లో పని అని. ఆయా ఖర్చు, వంటమనిషి ఖర్చూ తప్పడానికేనా తనని తనతో తీసుకు వచ్చింది' అని అనిపించసాగింది ఆవిడకి రాను రాను.

* * *

మబ్బుగా, ముసురుపట్టి ఉంది ఆ రోజు.

అన్నపూర్ణకి ఉదయం నుండి ఒకటే నొప్పులుగా ఉంది ఒళ్ళంతా. అయినా 'వంట తప్పదు' అనుకుని అతి కష్టంమీద పూర్తిచేసింది.

"నానమ్మా! ఆకలి!" అంటూ వచ్చారు మనవలు సునీల్, సుధీర్.

వాళ్ళిద్దరికీ అన్నాలు తినిపించింది.

వర్షం కుంభవృష్టిగా కురుస్తుంది.

కిటికీ దగ్గర కూర్చుని చీకట్లో బయటికి

చూస్తూ కూర్చుంది అన్నపూర్ణ. వర్షం చప్పుడు తప్ప ఏం వినిపించడం లేదు.

ఆ నిశీధ రాత్రి... ఒంటరిగా వానచప్పుడు వింటూ కూర్చున్న పూర్ణకి తనకు తెలియకుండానే దుఃఖం తన్నుకువచ్చింది. తనలో తనే అనుకోసాగింది.

ఈ అరవయ్యేళ్ళ జీవితంలో తను సుఖపడిందెప్పుడు! చిన్న తనంలోనే తల్లి చనిపోతే చెల్లెళ్ళని, తమ్ముళ్ళని చదివించి పెద్ద చేసింది. పెళ్ళయ్యాక అత్తమామలు లేకపోవడంతో ఆడపడుచు, మరిదిగార్ల బాధ్యత తనపైనే పడింది. వాళ్ళ పెళ్ళిళ్ళుచేసి పంపేసరికి తన పిల్లలు ఎదిగివచ్చారు. వాళ్ళకు పెళ్ళిళ్ళు చేసింది.

లోకంలో 'విశ్రాంతి' అనే పదం ఒకటి ఉందని కూడా మర్చిపోయి చేసింది తను, ఇప్పుడు కూడా చెయ్యవలసి వస్తోంది.

జీవితం ఆఖరి దశలో ఉన్న తను కాస్తంత సుఖపడాలనుకోవడం తప్పా? అది తనకి అడియాసేనా! 'పని చేస్తేనే' ఉంచుకుంటామనే కొడుకులూ — కోడళ్ళూ. ఇక తన జీవితం ఇంతేనేమో!

ఎంత కష్టపడినా ఎవరికోసం కష్టపడినా 'వారు' అంటూ ఉంటే ఇంత బాధ అనిపించేది కాదు. "భగవాన్! నన్ను ఆయన దగ్గరికి త్వరగా పంపించు..."


"నానమ్మా! నానమ్మా! మాకు పడవలు చేసిపెట్టవూ!" సుధీర్ పేపర్ పట్టుకొని వచ్చి అడిగాడు.

అన్నపూర్ణ ఆలోచనల్లోంచి తేరుకొంది.

"ఏమిటి బాబూ! ఇంకా నిద్ర పోలేదా మీరు" ఎత్తుకుంటూ అంది.

"లేదు నానమ్మా! అన్నయ్యా, నేనూ పడవలాట ఆడతాం. చేసిపెట్టవూ!"

వాడి ముద్దుమాటలకి తాత్కాలికంగా తన బాధను మర్చిపోయింది. పిల్లలకి కాగితంతో చిన్న చిన్న పడవలు తయారుచేసి



ఇస్తూంటే వాళ్ళు చప్పట్లు కొడుతూ కిటికీలోనుండి బయట నీళ్ళల్లోకి వదలసాగారు. అవి అటూ, ఇటూ కదులుతూంటే సంతోషంగా చూడసాగారు.

కాలింగ్ బెల్ మోగింది. అన్నపూర్ణ వెళ్ళి తలుపుతీసింది. "అబ్బాబ్బా! వెధవ వాన. వెధవగోల. పొద్దున్నుండి ఎవరి ముఖం చూశానో... ఏంటో..." లోపలికి అడుగుపెడుతూనే విసుక్కుంటూ" అంది శైలజ.

అన్నపూర్ణ మనసు చివుక్కుమంది. ఇన్‌డైరెక్ట్‌గా అంటోంది తననే...

"మమ్మీ! మేం పడవలతో ఆడుకున్నాం..." సునీల్, సుధీర్ ఒక్కసారిగా చుట్టేసారు శైలజని.

వాళ్ళ చేతులు తడిగా ఉండటం గమనించిన శైలజ "వెధవల్లారా! ఆ వానలో ఆడుతున్నారా ఇంతసేపూ! జలుబు చేస్తే ఓ పట్టాన తగ్గుతుందా! పిల్లలు! మీకు తెలియక పోతే పెద్ద వాళ్ళయినా చెప్పొద్దూ..." అన్నపూర్ణని ఓసారి చూసి అంది.

"లేదమ్మా శైలజా! వాళ్ళు వానలోకి వెళ్ళలేదు. ఈ కిటికీ దగ్గరే నిలబడి ఆడుతున్నారు... నాకు తెలీ..."

"ఆ! చాల్లెండి సమాధానాలు" విసురుగా అనేసి వెళ్ళిపోయింది. ఆదిత్య విన్నాడో లేదో తెలీదుగానీ రూమ్‌లోకి వెళ్ళి తలుపుసూ తం మూసుకున్నాడు.

అన్నపూర్ణకి చచ్చిపోదాం అనిపించింది. ఇలాంటి మాటలు పడుతూ ఉండలేననుకుంది. తలుపు తెరచి చీకట్లోకి నడిచింది. రెండు అడుగులు వేసిందో లేదో ఎవరో పమిట చెంగుపట్టుకున్నట్లయి వెనక్కి తిరిగి చూసింది.

"నానమ్మా! మాకు భయం వేస్తోంది. మా దగ్గర పడుకోవూ!" మనవలు పమిటచెంగు వదలకుండా గట్టిగా పట్టుకుని అడుగుతున్నారు.

"బాబూ!" అంటూ అన్నపూర్ణ వాళ్ళని హత్తుకొంది.

ఇద్దర్నీ చెరో పక్కన వేసుకుని జోకొడుతోంది.

"ఏమండీ! అన్నం తిందా రండి" వంటింట్లో నుండి కేక శైలజది.

"నాకు ఆకలి లేదు శైలూ! నువ్వు తినేయ్!" ఆదిత్య గదిలోనుండే జవాబు చెప్పాడు.

"మీరు తినకపోతే నేనూ తినను. త్వరగా రండి"

"వస్తున్నా!" లుంగీ కట్టుకుంటూ ఆదిత్య తల్లి పడుకున్న గదిలోకి వచ్చాడు.

"నే తర్వాత తింటాలేరా! మీరు కానీయండి" అన్నపూర్ణ కొడుక్కి తనకన్నీళ్ళు కనపడకూడదని అటువైపు తిరిగి అంది.

"మాతోపాటు తిందువుగానీ! రామ్మా!"

"వద్దురా! ఆకల్లేదు. కాసేపు కానీ. మీరు తినండి"

"ఏమండీ! ఎంతసేపు..."

వంటింట్లోనుండి కేక.

"అమ్మా!"

"నువ్వు వెళ్ళరా! నాకు తలనొప్పిగా ఉంది..." కాస్త విసుగ్గానే అంది.

ఆదిత్య మౌనంగానే వెళ్ళిపోయాడు.

అన్నపూర్ణకి ఆకలి వేస్తున్నా చలిపుడుతున్నా, ఒళ్ళు నొప్పులుగాఉన్నా అలాగే ఒరిగిపోయింది.

ఏడ్చినా కన్నీళ్ళు రానంతగా ఇగిరిపోయింది ఆమె మనసు. నిద్రపట్టక కదలసాగింది.

మరచిపోలేని పందిరిమంచం మసక మసకగా కనిపించసాగింది ఆమె కళ్ళకి.

* * *


శైలజ ఆ మర్నాడు ఆఫీస్‌కి వెళ్తూ చెప్పింది.

"అత్తయ్యగారూ! రాత్రికి ఇంట్లో కూరల్లేవు. కాస్త ఆ సందు చివరగా ఉన్న మార్కెట్‌లో రెండు కూరలు తెండి. డబ్బులు టేబిల్‌పైన పెట్టాను" అనేసి రెండోమాటకి అవకాశం లేకుండా వెళ్ళిపోయింది.

అంతకు ముందురోజు నుండే ఉన్న ఒళ్ళునొప్పులు మరికాస్త ఎక్కువయ్యాయి అన్నపూర్ణకి. చలికి వణుకుతూ అలాగే పడుకుంది. సాయంత్రం నాలుగయింది. నీర్సంగా ఉన్నా కూరలకి సంచి తీసుకుని బయలుదేరింది. తీసుకు రాకపోతే రామాయణం చదివేస్తుంది కోడలు. భయపడి బయలుదేరింది.

నడుస్తున్న అన్నపూర్ణ అనుకోసాగింది.

భర్తే గనుక బ్రతికిఉంటే తనకీ గతి పట్టకపోను. ఉన్న దాంట్లోనే ఇద్దరూ హాయిగా గడిపేవారు. ఇప్పుడెన్ని కష్టాలు. కొడుకుల దగ్గర ఉంటున్నందుకు వాళ్ళుచెప్పింది చేస్తూ, పెట్టింది తింటూ ఓ పని దానిలా ఉండాలన్న మాట. బిడ్డ కడుపులో పడ్డప్పటినుండి ప్రతి ఆడదీ ఎంతో అపురూపంగా మురిసిపోతుంది. మరో జీవికి ప్రాణంపోసే శక్తి తనకు లభించినందుకు ఎంతో గర్వపడుతుంది. నెలలు నిండాక మరణవేదన లాంటి ప్రసవవేదనని భరించి పిల్లల్ని కంటారు. తన పేగు చించుకు పుట్టిన బిడ్డని చూడగానే అంతవరకూ భరించిన అన్ని బాధలూ మర్చిపోయి వాళ్ళ బోసినవ్వులకి సంతోషపడిపోతారు. వాళ్ళని ఎంతో అపురూపంగా చూసుకొంటూ కష్టపడి



## రచయిత్రి

ఓ రచయిత్రి ఎడిటర్‌కి ఫోన్‌చేసి ఇంట్లో పప్పు అయిపోయింది పప్పు వండుకుంది అని చెప్పుకోవటం అలవాటు.

ఆ రోజు కూడా ఫోన్చేసి అలవాటుగా చెప్పింది.

"ఎడిటర్‌గారూ... గ్యాస్ అయిపోయింది."

"పరవాలేదు. ఏదో ఓ కథ రాసి పంపు తల్లీ" అంటూ ఫోన్ పెట్టేశాడు.

ఇ.రోహిణీకుమార్ (హైదరాబాద్)

చదివించి, పెంచి పెద్దవాళ్ళని చేసి, మంచి హోదా కల్పించి... అప్పటివరకూ పడిన కష్టాలు మర్చిపోయి వాళ్ళ పంచన సేదతీర్చుకోవాలనుకునే తనలాంటి తల్లితండ్రులకు ఆఖరికి మిగిలింది ఇదా!

దేశంలో ప్రతి కొడుకూ ఇలానే ఉంటాడా...! ఏమో!

ఆ లెక్కన కొడుకులు లేకుండా ఉంటేనే హాయి, ఉండి ఇలా బాధపడే కంటే...

అన్నపూర్ణ గుండెల్లో సన్నని నొప్పి... అతి తీవ్రంగా ఆలోచించడం వలన, పెద్ద వయసులో కలిగే నీర్సం... అన్నీ కలిపి ఒకటే బాధ... తనకి తెలియకుండానే కళ్ళవెంట నీళ్ళు కారసాగాయి. రోడ్డు, రోడ్డు మీదజనం అంతా మసకమసకగా కనపడసాగారు.

అప్పుడు గమనించింది ఆలోచిస్తూ ఇల్లువదిలి తనెంత దూరం వచ్చేసిందో.

బాధ, భయం, గాబరా, టెన్షన్... నీర్సం... రెండడుగులు వేసింది అంతే.

ఎదురుగా వస్తున్న కారు మసకగా... బొమ్మలా కనిపించింది... అంతే...

దూసుకువచ్చి సడన్ బ్రేక్‌తో ఆగింది కారు.

కెవ్వున కేక.

* * *

"దాహం...! దాహం...!"

"ఏమండీ! ఆమెకి మెలకువ వచ్చింది" ఒక్క అంగలోవచ్చి చెప్పింది స్వప్న.

"ఎలా ఉందమ్మా!" శ్రీధర్ చేయిపట్టి చూస్తూ అడిగాడు.

ఆ గొంతులోని ఆప్యాయతకి ఆశ్చర్యంగా కళ్ళు తెరిచి చూసింది అన్నపూర్ణ. ఆవిడకి తనని అడుగుతున్నదెవరో, తనెక్కడుందో అర్థం కాలేదు. చుట్టూ పరీక్షగా చూసింది. తెలియలేదు తనెక్కడుందో.

"ఇప్పుడెలా ఉందీ...!" శ్రీధర్ పల్స్‌పట్టి చూసి, స్టెతస్కోప్‌తో పరీక్షించాడు.

అతను తృప్తిగా నిట్టూర్చాడు.

"మీరెవరు బాబూ!" అన్నపూర్ణ ఆశ్చర్యపోతూ అడిగింది.

"క్షమించండమ్మా! నేను స్పీడుగా వస్తున్నాను కారులో. ఎదురుగా వస్తున్న మీరు నాకారు కింద పడిపోయారు. తలకి కాస్త దెబ్బ తగిలింది. అక్కడికి దగ్గరే నాయిల్లు. మందువేసి పంపిద్దామని నా ఇంటికి తీసుకువచ్చాను. ఇప్పుడు మీకేం పర్లేదు" శ్రీధర్ చెప్పాడు.

"అలాగా బాబూ!"

"కాస్త పళ్ళరసం తాగండి... నీర్సంగా ఉన్నారు" అంటూ అందించింది స్వప్న.

"ఈమె..." అన్నపూర్ణ ఈసారి కుతూహలంగా అడిగింది.

"నా భార్య స్వప్న. ముందు జ్యూస్ తాగండి. చాలా వీక్‌గా ఉన్నారు..."

వీక్‌గా ఉందా తను. అవునుమరి ఉండదూ! ఉంటోంది కొడుకుల దగ్గరకదూ! విరక్తిగా నవ్వింది.

తన కొడుకుల కంటే పరాయివాళ్ళే నయం. ఆప్యాయంగా పలకరిస్తున్నారు. ఈ అబ్బాయిని చూస్తుంటే ముచ్చటేస్తోంది.

అతని తల్లిదండ్రులు ఎంత అదృష్టవంతులు. ఇలాంటి కొడుకు కన్నవాళ్ళని అభినందించాలి.

"బాబు! మీ అమ్మ!... నాన్న... ఏరి?"

శ్రీధర్ ముఖం వెలవెలపోయింది.

"లేరమ్మా! దురదృష్టవంతుడ్ని. నా చిన్నతనంలోనే పోయారు. మిమ్మల్ని చూడగానే నాకెందుకో అమ్మలా అనిపించింది..." కళ్ళు తుడుచుకుంటూ అన్నాడు.

"భగవంతుడు ఎంత చిత్రంగా సృష్టిస్తాడు..." అన్నపూర్ణ తనలో తనే అనుకొంది.

"మీరు విశ్రాంతిగా పడుకోండమ్మా! రేపు ఉదయమే దించేస్తారు మీ ఇంట్లో..." స్వప్న దుప్పటి కప్పుతూ అంది.

"ఇప్పుడు టైమెంత అయిందమ్మా?"

"పదకొండున్నర దాటిందండీ! ఇంత రాత్రివేళ ఎలా వెళ్తారు. నీరసంగా కూడా ఉన్నారు. మీ ఇష్టం మరి..."

"నా గురించి ఎదురుచూసే వాళ్ళెవరూ లేరమ్మా...!" అన్నపూర్ణ తనలో తనే గొణుక్కుంది ఇల్లు గుర్తొచ్చి.

ఈ ఇంట్లో వీళ్ళెవరూ తనకి తెలియకపోయినా ఎంత ప్రశాంతంగా ఉంది మనసు. వాళ్ళ ఆప్యాయత కురిపించే మాటలు ఎంత హాయిగా ఉన్నాయి.

"లైట్ ఆర్పి బెడ్‌లైట్ వెయ్యమంటారా?" స్వప్న అడుగుతూంటే తలతిప్పి చూసింది అన్నపూర్ణ.

అప్పుడు గమనించింది తను పడుకొన్నది నగిషీ చెక్కిన పందిరిమంచం మీదని.

ఒక్కదుటున లేచింది. పరీక్షగా చూసింది. అనుమానం లేదు. ఇది తన మంచమే.

ఆశ్చర్యంతోనూ, ఆనందంతోనూ, ఉద్వేగంతోనూ ఎగిరిపడసాగింది. చెప్పలేనంత సంతోషం. కళ్ళల్లో నీళ్ళు, ఆప్యాయంగా తడిమి చూసుకోసాగింది.

స్వప్న, శ్రీధర్ ఆమె వింత ప్రవర్తనకు ఆశ్చర్యంగా చూస్తున్నారు.

"బాబూ...! ఇది... ఇది... మీకు ఎక్కడిది..." ఉద్వేగంతో ఆమె గుండెలు ఎగిసి పడుతున్నాయి.



## మాట్లాడండి... మరీ... మరీ...

నిశ్శబ్దంగా ఉంటే ఆరోగ్యానికి మంచిదని ఇన్నాళ్లూ అందరూ అనుకొంటూ వచ్చారు. అయితే ఇది శుద్ధ అబద్ధమని పశ్చిమ జర్మనీకు చెందిన డాక్టర్ హెరాల్డ్ ట్రావే అంటున్నారు. నిశ్శబ్దంగా ఉండడంవల్ల కండరాలు ఎంతో టెన్షన్‌కు గురి అవుతాయని, అంతేగాక ఎక్కువగా అలసిపోవడం కూడా వస్తుందని అతను అంటున్నారు. అదే అవసరమైనప్పుడల్లా మాట్లాడేవారికి పైన చెప్పిన అనారోగ్య లక్షణాలు ఉండవు. ఫలితంగా వారి ఆరోగ్యం నిశ్శబ్దంగా వుండేవారికంటే మంచిగా వుంటుంది.. ఈ విషయాన్ని ప్రయోగాత్మకంగాకూడా రుజువుచేశాడు ట్రావే! మరి నిశ్శబ్దానికి ఇక గుడ్‌బై చెప్పండేం!

జూపిటర్

"ఇది రాజమండ్రిలో సెకండ్ హాండ్‌కి వస్తోందేంటే కొన్నాం... ఏం... ఎందుకని?...' కుతూహలంగా అడిగాడు శ్రీధర్.

"ఇది... నాది బాబూ... నాది! నా కొడుకులు ఎంతవద్దని చెప్పినా వినకుండా అమ్మేసారు బాబూ! ఇది నా ప్రాణంతో సమానం అని చెప్పినా సరే... వినలేదు. మళ్ళీ ఇలా చూస్తానని కల్లో కూడా అనుకోలేదు. నాకు... నాకు... చెప్పలేనంత ... ఆనందంగా ఉంది. దానికి కారణం మీరు. మీ దంపతులు..." అన్నపూర్ణ అప్రయత్నంగా చేతులెత్తి నమస్కరించింది ఇద్దరికీ.

శ్రీధర్ ఆవిడ అనుకోని ఆనందంతో అప్‌సెట్ అయిపోతోందని గమనించాడు. అర్జంటుగా ఇవ్వవలసిన ఇంజక్షన్ కోసం టేబుల్ దగ్గరికి పరిగెత్తాడు.

అన్నపూర్ణలో కలిగిన అనుకోని అమితమైన ఆనందం ఉద్రేకాన్ని కలిగించింది. గుండె వత్తేసింది. చెప్పలేని బాధ అయినా తృప్తిగా చనిపోతున్నాననే ఆనందం. తన ప్రియమైన పందిరి మంచం మీదనే తన నావు రాబోతూన్నదన్న సత్యం ఆవిడ్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

"బాబూ! శ్రీధర్... నా చేతి బంగారుగాజులు... అమ్మి... నన్ను దహనం నువ్వే చెయ్యి. తృప్తిగా... వెళ్ళి... పో..తా..ను" ఆపైన ఆవిడ నోటినుండి మాట రాలేదు. ఆయాసం ఎక్కువయింది.

మంచాన్ని గట్టిగా పట్టుకొన్న పిడికిలి మరికాసేపటికే విడిపోయింది.

పందిరి మంచం వెలవెలబోయింది.

* * *

ఆ మర్నాడు టి.వీలో చెప్పే తప్పిపోయిన వారి ప్రకటనలో ఆదిత్య ఇచ్చిన ప్రకటన వస్తోంది. టి.వి చూడ్డం 'రోగం'గా తలంచే శ్రీధర్, స్వప్నలు ఆ టైమ్‌కి ఆరుబయట వెన్నెల్లో కులాసాగా కబుర్లు చెప్పకుంటూ కూర్చున్నారు.

అన్నపూర్ణ ఆత్మ సంతోషంతో ఆకాశంలోనుండి వారిని చూడసాగింది.

